www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -329 శుక్రవారం 6 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ

# కేబినెట్ సబ్ కమిటీ

**కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి**

**గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు**

**2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు**

**ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం**

**కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం**

**హైదరాబాద్, మార్చి 05ప్రజావినికిడి,**
తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ



మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ**మిగతా 2లో...**



## రెండు రాజ్యసభ స్థానాలకు

# కాంగ్రెస్ నామినేషన్

**అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ పత్రాల దాఖలు**

సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన నరేందర్ రెడ్డికి దక్కిన అవకాశం

అసెంబ్లీలో కాంగ్రెస్‌కు పూర్తి బలం.. ఏకగ్రీవ ఎన్నిక లాంఛనమే

ఈ నెల 16న ఎన్నికలు.. నామినేషన్లకు నేడే చివరి రోజు



**హైదరాబాద్, మార్చి 05ప్రజావినికిడి,**
తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఇవాళ నామినేషన్లు దాఖలు చేశారు. శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు నాయకత్వంలో వీరు తెలంగాణ అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. **మిగతాది 2లో...**



# ముగిసిన నితీశ్ శకం

**రాజ్యసభకు నామినేషన్ వేసిన నితీశ్ కుమార్**

**బీహార్ సీఎం పదవిని చేపట్టబోతున్న బీజేపీ!**

**సీఎం రేసులో సామ్రాట్ , నిత్యానంద , దిలీప్ జైశ్వాల్**

పాట్నా , **మార్చి 05ప్రజావినికిడి,**
బీహార్ రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రిగా చక్రం తిప్పిన నితీశ్ కుమార్, రాష్ట్ర రాజకీయాల నుంచి తప్పుకుని జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేయడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నారు. **మిగతా 2లో...**

# తెలంగాణలో భానుడి భగభగ...

**హైదరాబాద్,మార్చి5**
తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగతో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో**మిగతా 2లో...**ో...



**ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు**

**పెరుగుతున్న పగటిపూట ఉష్ణోగ్రతలు**

**ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు**

**వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచన**

# తెలంగాణ కొత్త గవర్నర్ గా శివ ప్రతాప్ శుక్లా

**దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల గవర్నర్లను మారుస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు**

**తెలంగాణ గవర్నర్‌గా హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా నియామకం**

**ప్రస్తుత తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహారాష్ట్రకు బదిలీ**

**ఢిల్లీ మరియు లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ల స్థానాల్లోనూ మార్పులు**



# తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

**తెలంగాణలో 14 నుంచి, ఏపీలో 16 నుంచి పరీక్షలు**

**వాట్సాప్ ద్వారా హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం**

**హైదరాబాద్, మార్చి 05ప్రజావినికిడి,**
తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్-ఎస్సీ బోర్డులు **మిగతా 2లో...**



# చర్చలు, దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం

**ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు**

**ఉగ్రవాద నిర్మూలనే ఇరువురి ఉమ్మడి లక్ష్యం అని ప్రకటన**

**వలసలు, మొబిలిటీపై భారత్, ఫిన్లాండ్ కీలక ఒప్పందం**

**విద్యా రంగంలో పరస్పర సహకారానికి నిర్ణయం**

హైదరాబాద్,**మార్చి 05ప్రజావినికిడి,**
ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్ మరోసారి శాంతి మంత్రం జపించింది. కేవలం సైనిక చర్యలతో ఏ సమస్యా పరిష్కారం కాదని, చర్చలు, దౌత్యమే సరైన మార్గమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గురువారం నాడు ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. **మిగతా 2లో...**



# మూసీ పేరుతో దోపిడీ

**బీఆర్ఎస్ హయాంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామన్న కేటీఆర్**

**ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని నిరూపించామన్న కేటీఆర్**

**సుందరీకరణ పనులు తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని సవాల్**

హైదరాబాద్,**మార్చి 05ప్రజావినికిడి,**
విధ్వంసం చేయకుండా, ఎవరి ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేయవచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. . బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. **మిగతా 2లో...**



## తెలంగాణలో భానుడి భగభగ...

(మొదటి పేజీ తరువాయి)

అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ములుగు, ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కుమురంభీమ్, నాగర్ కర్నూలు, నిజామాబాద్ తదితర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సిద్దిపేట తదితర జిల్లాల్లో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# ముగిసిన నితీశ్ శకం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో, బీహార్ తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే చర్చ పెద్ద ఎత్తున జరుగుతోంది.

ప్రస్తుత అంచనాల ప్రకారం, కొత్త ప్రభుత్వంలో బీజేపీ ముఖ్యమంత్రి పదవిని దక్కించుకోనుంది. ఈ రేసులో ప్రధానంగా ముగ్గురు నేతల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వారు ఎవరంటే...?

సామ్రాట్ చౌదరి: ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి సీఎం రేసులో అందరికంటే ముందున్నారు. ఓబీసీ (కుష్వాహా) సామాజికవర్గానికి చెందిన ఆయనకు పార్టీలో, ప్రభుత్వంలో పట్టు ఉండటం ప్లస్ పాయింట్.నిత్యానంద రాయ్: కేంద్ర మంత్రిగా ఉన్న నిత్యానంద రాయ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. యాదవ సామాజికవర్గానికి చెందిన ఈయనను సీఎంగా చేయడం ద్వారా, ఆర్జేడీ (తేజస్వి యాదవ్) ఓటు బ్యాంకుకు గండి కొట్టాలని బీజేపీ భావిస్తోంది. అమిత్ షాతో నిత్యానంద రాయ్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.దిలీప్ జైశ్వాల్: బీహార్ మంత్రి దిలీప్ జైశ్వాల్ పేరు కూడా పరిశీలనలో ఉంది. వైశ్య సామాజికవర్గానికి చెందిన ఈయనకు పార్టీ అధిష్ఠానం వద్ద మంచి గుర్తింపు ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు. తెలంగాణలో విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్ , ఏపీ విద్యార్థులు వాట్సాప్‌లో హాల్ టికెట్లు పొందవచ్చు. ఇక ఏపీ విద్యార్థులు మనమిత్ర (వాట్సాప్ నంబర్ 9552300009) లేదా లీప్ యాప్ ద్వారా.. అలాగే తెలంగాణ విద్యార్థులు వాట్సప్ నంబర్ (8096958096) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలా కుదరకుంటే.. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద నుంచి కూడా ఈ పరీక్ష హాల్ టికెట్లను విద్యార్థులు పొందవచ్చు. తెలంగాణ అభ్యర్థులు 8096958096 వాట్సప్ నంబర్‌కు హాయ్ అని సందేశం చేయగానే మీ ఫోన్‌కి వెల్‌కమ్‌టూ మీ సేవ అని వస్తుంది. చాట్‌లో టైప్ చేసి మెసేజ్ చేయండి. మీ మొబైల్‌కు ఒక లింక్ వస్తుంది. ఆ లింక్‌ను ఓపెన్ చేసి జిల్లా, పాఠశాల పేరును ఎంచుకోండి.

విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్‌టికెట్ మీ ఫోన్‌లోనే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోండి. ఏపీలో వాట్సప్‌లో డౌన్‌లోడ్ ఇలా.. మీ ఫోన్‌లో 552300009 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలి. సర్వీస్ సెలక్షన్ అనే ఆప్షన్ వస్తుంది. ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంచుకోండి.అక్కడ ఎస్ఎస్సీ హాల్‌టికెట్ అనే ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అప్లికేషన్ నంబర్/ చైల్డ్ ఐడీతోపాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాలి. రెగ్యులర్/ప్రైవేట్/ ఓఎస్ఎస్-సీ రెగ్యులర్/ఒకేషనల్‌లలో మీకు సంబంధించిన కేటగిరీని ఎంచుకొని కన్‌ఫర్మ్ చేయాలి. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు హాల్‌టికెట్ మీ వాట్సప్ నంబర్‌కే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోవాలని సూచించారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ



**హైదరాబాద్, మార్చి 05ప్రజావినికిడి,;**

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. గురువారం కడియం శ్రీహరిని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. కొన్ని గంటలపాటు సాగిన ఈ విచారణ ముగిసింది.

మరో ఎమ్మెల్యే దానం నాగేందర్ విచారణ పూర్తి కాలేదు. ఆయన విచారణను శనివారానికి అంటే.. మార్చి 7వ తేదీకి వాయిదా వేశారు. ఈ కేసులో శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఇరు వర్గాలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు సూచించారు. దీంతో ఈ పిటిషన్లను స్పీకర్ శనివారం విచారించనున్నారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొన్న పలువురి ఎమ్మెల్యేల విచారణ ఇప్పటికే పూర్తయింది. వారందరికి స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్ చీట్ ఇచ్చిన విషయం విదితమే. ఈ కేసులో ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను విచారించాల్సి ఉంది. ఆయన విచారణ కూడా పూర్తయితే.. ఈ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి వస్తుంది.

# లిక్కర్ కేసు కొట్టేయడంతో స్వామికి మొక్కు

**తిరుమలకు కాలినడకన చేరుకున్న కవిత**

**త్వరలోనే రాజకీయ పార్టీ ఏర్పాటు**

**తెలంగాణ ఫస్ట్ నినాదంతో ముందుకు వెళతామని ప్రకటన**

తిరుపతి, **మార్చి 05ప్రజావినికిడి,** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తిరుమలకు కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శనం చేసుకునేందుకు తిరుపతి చేరుకున్నారు. తిరుపతిలోని అలిపిరి వద్ద నుంచి కాలినడకన తిరుమల బయల్దేరిన ఆమె.. ముందుగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. గత నాలుగేళ్లుగా చేయని తప్పుకు తాను మానసిక వేదన అనుభవించానని కవిత తెలిపారు. అయితే దేవుడి దయతో తనపై ఉన్న కేసును కోర్టు పూర్తిగా కొట్టివేసిందని చెప్పారు. ఆ కేసు నుంచి విముక్తి లభిస్తే కాలినడకన తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకుంటానని మొక్కుకున్నానని, ఆ మొక్కును తీర్చుకోవడానికి ఇప్పుడు తిరుమలకు వచ్చానని వెల్లడించారు. అదే సమయంలో తెలంగాణ రాజకీయాల్లో కీలక ప్రకటన చేశారు. మరో రెండు నెలల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ పార్టీని స్థాపించనున్నట్లు చెప్పారు. కుల, మత, వర్గ భేదాలు



లేకుండా ప్రజలకు సేవ చేసే పార్టీగా దీనిని తీర్చిదిద్దుతామని కవిత తెలిపారు. తెలంగాణ ఫస్ట్ అనే నినాదంతో ప్రజల సమస్యలను మైక్రో లెవెల్‌లో పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ సరిగా నిర్వహించలేకపోయాయని ఆమె విమర్శించారు. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై తమకు ఎలాంటి ద్వేషం లేదని, రాజకీయ ఆధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకించామని కవిత స్పష్టం చేశారు. అలాగే హైడ్రా చర్యలపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. హైడ్రా పేదలను ఇబ్బంది పెట్టి పెద్దల కోసం పనిచేస్తోందని ఆరోపించారు. తాను ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పోరాడతానని కవిత అన్నారు. అలాగే తనకు న్యాయం చేసిన న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

---

# చర్చలు, దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో నెలకొన్న ఘర్షణలను ముగించేందుకు జరిగే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ హామీ ఇచ్చారు. చట్టం, న్యాయం, ప్రజాస్వామ్య విలువలపై భారత్, ఫిన్లాండ్‌లకు ఒకే రకమైన అభిప్రాయం ఉందని ఆయన తెలిపారు.

ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లోనూ నిర్మూలించడమే తమ ఉమ్మడి లక్ష్యమని మోదీ పేర్కొన్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ 'ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్' పూర్తి చేయడాన్ని ప్రస్తావిస్తూ మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మీరు ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్ పూర్తి చేశారు.. మీలాంటి శక్తివంతమైన నాయకత్వంతో భారత్, ఫిన్లాండ్ కూడా ఇన్నోవేషన్, డిజిటల్, సస్టైనబిలిటీ అనే కొత్త 'ట్రయాథ్లాన్'ను సాధిస్తాయని నాకు నమ్మకం ఉంది" అని మోదీ చమత్కరించారు. **కొత్త శకంలో భారత్-యూరప్ బంధం**

ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి మధ్య ఉందని, ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచంలోని రెండు పెద్ద దౌత్య శక్తులైన భారత్, యూరప్ మధ్య సంబంధాలు స్వర్ణయుగంలోకి ప్రవేశిస్తున్నాయని ఆయన అభివర్ణించారు. 2026 ప్రారంభంలో కుదిరిన చారిత్రాత్మక 'ఇండియా-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' గురించి ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఒప్పందం ద్వారా భారత్, ఫిన్లాండ్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక సహకారం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**కీలక ఒప్పందాలపై సంతకాలు**

ఇరు దేశాల మధ్య ఆవిష్కరణల వ్యవస్థను అనుసంధానించేందుకు సమగ్ర 'మైగ్రేషన్ అండ్ మొబిలిటీ' (వలసలు మరియు రాకపోకల) ఒప్పందంపై సంతకాలు చేసినట్లు ప్రధాని ప్రకటించారు. భారతీయ విద్యార్థులకు, ప్రతిభావంతులకు ఫిన్లాండ్ ఇప్పుడు ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా మారుతోందన్నారు. ఈ ఒప్పందం వల్ల ఇరు దేశాల మధ్య పరిశోధనలు, స్టార్టప్ సహకారం మరింత బలపడుతుందని తెలిపారు. విద్యా రంగంలో ఫిన్లాండ్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడిన మోదీ.. ఉపాధ్యాయ శిక్షణ, స్కూల్-టు-స్కూల్ భాగస్వామ్యం, భవిష్యత్ విద్యా విధానాలపై సహకారాన్ని విస్తరించుకోవడానికి అంగీకరించినట్లు వెల్లడించారు. నార్డిక్ ప్రాంతంలో ఫిన్లాండ్ భారత్‌కు ముఖ్యమైన భాగస్వామి అని, ఆర్కిటిక్, ధృవ ప్రాంతాల పరిశోధనల్లోనూ తమ సహకారం కొనసాగుతుందని మోదీ స్పష్టం చేశారు.

# రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

అంతకుముందు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఈ ఇద్దరి పేర్లను అధికారికంగా ప్రకటించింది. జాతీయ స్థాయిలో పార్టీకి న్యాయపరమైన అంశాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి కాంగ్రెస్ అధిష్ఠానం మరోసారి అవకాశం కల్పించింది. ఆయన వాగ్ధాటి, పార్లమెంటులో చురుకైన పాత్ర పార్టీకి ఆస్తిగా భావిస్తోంది. ఇక, రెండో అభ్యర్థిగా పలువురు సీనియర్ నేతల పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, అధిష్ఠానం మాత్రం సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ఆయన సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి వైపు మొగ్గు చూపింది.

ప్రస్తుతం సిట్టింగ్ సభ్యులుగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ, కేఆర్ సురేశ్ రెడ్డిల పదవీకాలం ఏప్రిల్ 9తో ముగియనుండటంతో ఈ ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024లో కాంగ్రెస్‌లో చేరిన కె. కేశవరావు రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి సింఘ్వీ ఎన్నికైన విషయం తెలిసిందే. ఇక, కేఆర్ సురేశ్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్నారు.

ఈ నెల 16న రాజ్యసభ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు ఇవాళే చివరి రోజు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. 119 మంది సభ్యులున్న తెలంగాణ అసెంబ్లీలో రెండు స్థానాలను గెలుచుకోవడానికి అవసరమైన సంఖ్యాబలం అధికార కాంగ్రెస్ పార్టీకి ఉంది. కాంగ్రెస్‌కు 66 మంది ఎమ్మెల్యేలు ఉండగా, మిత్రపక్షం సీపీఐకి ఒక సభ్యుడు ఉన్నారు. కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా భావించే ఎంఐఎంకు ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. మరోవైపు బీఆర్ఎస్‌కు అధికారికంగా 37 మంది సభ్యులు ఉన్నప్పటికీ, వారిలో దాదాపు 10 మంది 2024లోనే కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సంఖ్యాబలం దృష్ట్యా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు లాంఛనప్రాయమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది.

2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు.

పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ







(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని శుద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకుండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారుపల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమేనని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం అని కేటీఆర్ అన్నారు. కెటిఆర్ వెంట మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు ఉన్నారు.


# తెలంగాణ కొత్త గవర్నర్ గా శివ ప్రతాప్ శుక్లా

**హైదరాబాద్, మార్చి 05ప్రజావినికిడి,**

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల గవర్నర్లు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లను బదిలీ చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 5న వెలువడిన తాజా ఉత్తర్వుల ప్రకారం.. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, బీహార్ తదితర రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించారు.

ముఖ్యంగా తెలంగాణ గవర్నర్ పదవిలో మార్పు చోటుచేసుకుంది. ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శివ ప్రతాప్ శుక్లాను తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమించారు. ఇప్పటివరకు తెలంగాణ గవర్నర్‌గా వ్యవహరించిన జిష్ణు దేవ్ వర్మను మహారాష్ట్ర గవర్నర్‌గా బదిలీ చేశారు.

**ఇతర రాష్ట్రాల గవర్నర్లు, ఎల్జీల బదిలీల వివరాలు ఇలా ఉన్నాయి:**



లి ఢిల్లీ: లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న వినయ్ కుమార్ సక్సేనాను లడఖ్ ఎల్జీగా పంపగా, ఆయన స్థానంలో ఢిల్లీ కొత్త ఎల్జీగా తరంజిత్ సింగ్ సంధును నియమించారు.

లి తమిళనాడు: కేరళ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను తమిళనాడు గవర్నర్‌గా బదిలీ చేశారు.

లి పశ్చిమ బెంగాల్: తమిళనాడు గవర్నర్‌గా ఉన్న ఆర్.ఎన్. రవిని పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమించారు.

లి హిమాచల్ ప్రదేశ్: లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న కవిందర్ గుప్తాను హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా నియమించారు.

లి బీహార్: లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) సయ్యద్ అతా హస్నైన్‌ను బీహార్ గవర్నర్‌గా నియమించారు.

లి నాగాలాండ్: నంద్ కిశోర్ యాదవ్‌ను నాగాలాండ్ గవర్నర్‌గా నియమించారు.

రాష్ట్రపతి ఆమోదంతో ఈ ఉత్తర్వులు తక్షణం అమల్లోకి వచ్చాయి. పరిపాలనా సౌలభ్యం, వ్యూహాత్మక కారణాల దృష్ట్యా ఈ మార్పులు జరిగినట్లు తెలుస్తోంది. కొత్తగా నియమితులైన గవర్నర్లు త్వరలోనే ఆయా రాష్ట్రాల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

## రూ.35 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అకౌంట్స్ ఎగ్జామినర్..

### పెన్షన్ ప్రాసెస్ చేయడానికి రూ.40 వేలు లంచం డిమాండ్..




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** జీహెచ్ఎంసీ అధికారి ఒకరు ఏసీబీకి చిక్కారు. సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలోని అకౌంట్స్ విభాగంలో ఎగ్జామినర్‌గా పనిచేస్తున్న సూర్యవంశీ సంతోష్ రూ.35 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగి పెన్షన్ ప్రాసెస్ చేయడానికి గాను సంతోష్ రూ.40 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ క్రమంలో కార్యాలయంలో రూ.35,000 తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ ప్రజలకు సూచన జారీ చేసింది. ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడైనా లంచం అడిగినట్లయితే అవినీతి నిరోధక శాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపింది. అంతేకాకుండా వివిధ సామాజిక మాధ్యమాలు వాట్సాప్ (9440446106), ఫేస్ బుక్,ఎక్స్, వెబ్ సైట్ ద్వారా కూడా అవినీతి నిరోధక శాఖ అధికారులకు సమాచారం అందించవచ్చని సూచించింది. ఫిర్యాదుధారుల లేదా బాధితుల వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొంది.

## ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు..







**ప్రజావినికిడి (సికింద్రాబాద్):** సికింద్రాబాద్ ప్రాంతంలో నెలల తరబడి కొనసాగుతున్న ఫుట్‌పాత్ ఆక్రమణలపై ఎట్టకేలకు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కదిలారు. రేతిఫైల్ ప్రాంతం నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వరకు ఫుట్‌పాత్‌లను ఆక్రమించి దుకాణాలు, తాత్కాలిక షెడ్లు, వ్యాపారాలు ఏర్పాటు చేసిన వారిపై మెట్టుగూడ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, అధికారులు చర్యలు చేపట్టారు. భారీ ఎత్తున ఆక్రమణలను తొలగిస్తూ ఫుట్‌పాత్‌లను స్వేచ్ఛగా ప్రజలు నడిచేలా చేయడానికి చర్యలు ప్రారంభించారు. గత ఆరు నెలలుగా ఈ ప్రాంతంలో ఫుట్‌పాత్‌లు పూర్తిగా ఆక్రమణలతో నిండిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నడిచే స్థలం లేక రోడ్డు మీదకే దిగాల్సి రావడంతో ప్రమాదాల భయం పెరిగింది. ఈ పరిస్థితిపై పలుమార్లు ట్రాఫిక్ పోలీసులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో సమస్య మరింత తీవ్రమైంది. ట్రాఫిక్ పోలీసులు మాత్రం తమ వంతు బాధ్యతను గుర్తుచేస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులు కలసి సమన్వయం చేస్తే ఫుట్‌పాత్ ఆక్రమణలు జరగకుండా కట్టడి చేయగలం అని పేర్కొన్నారు. ఆక్రమణలు తొలగించిన తర్వాత మళ్లీ అదే పరిస్థితి ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షణ అవసరమని ట్రాఫిక్ ఏసిపి చంద్రశేఖర్ రెడ్డి, సిఐ రవికుమార్ స్పష్టం చేశారు.
ప్రస్తుతం చేపట్టిన చర్యలతో కొంత మేర ఫుట్‌పాత్‌లు ఖాళీ అయినప్పటికీ, ప్రజలు మాత్రం ఈ చర్యలు తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా ఉండాలని కోరుతున్నారు. తరచూ ఆక్రమణలు తొలగించకపోతే కొద్ది రోజుల్లోనే మళ్లీ పాత పరిస్థితి వస్తుందని పాదాచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు, ట్రాఫిక్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిత్యం ఫుట్‌పాత్ ఆక్రమణలపై కఠిన నిఘా పెట్టాలని విన్నవిస్తున్నారు. నగరంలో ఫుట్ పాత్ లపై నడిచే హక్కు ప్రజలది,ఆ హక్కును కాపాడటం ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారుల బాధ్యత అని వారు గుర్తుచేస్తున్నారు. అధికారులు తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగిస్తేనే సికింద్రాబాద్‌లో ఫుట్‌పాత్‌లు నిజంగా ప్రజలకే దక్కుతాయని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. అలాగే ఆక్రమణలకు సహకరించే అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఫుడ్ పాత్ ఆక్రమణలపైఅధికారులు నిత్యం కఠిన చర్యలు కొనసాగించాలని నగరవాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య,న్యాక్ ఇంజనీర్ ప్రకాష్, చైన్ మెన్ రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలలో ముఖ్యమంత్రి వాటా ఎంత.?

**ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్..**

**టోలీచౌకి ప్రమాదానికి అక్రమ నిర్మాణాలే కారణం..**

**జిహెచ్ఎంసి, హైడ్రా అధికారులు సమాధానం చెప్పాలి..**

**మున్సిపల్ శాఖను నిర్వహించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలం..**

**ప్రాణాలు తీస్తున్న అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోలేని సీఎం రేవంత్ రెడ్డి..**

**మున్సిపల్ శాఖ లో అవినీతి అక్రమాలు వెయ్యి శాతం పెరిగిన పట్టింపు లేని కాంగ్రెస్ ప్రభుత్వం..**




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** అక్రమనిర్మాణాలతో ప్రజల ప్రాణాలు పోతుంటే కఠిన చర్యలు తీసుకొని కట్టడి చేయవలసిన ముఖ్యమంత్రి నిమ్మకు నీరతనట్లు వ్యవహరిస్తున్నారని అక్రమ నిర్మాణాలలో ముఖ్యమంత్రి వాటా ఎంతో చెప్పాలని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఘాటుగా ప్రశ్నించారు. టౌన్ ప్లానింగ్ అవినీతి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవలసిన ముఖ్యమంత్రి ఎందుకు చోద్యం చూస్తున్నారని ప్రజల ప్రాణాలు అంటే ముఖ్యమంత్రికి పట్టింపు లేదా అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ టోలీచౌకి కాలనీలో ఏడవ అంతస్తు నుంచి ఇద్దరు కిందపడి మృతి చెందిన ఘటన తీవ్ర విషాదకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డా.దాసోజు శ్రవణ్ అన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో రోడ్డు మీద ఉన్న ఆటో, కారులో ఉన్న వ్యక్తులు కూడా తీవ్రంగా గాయపడడం ఆందోళనకరమన్నారు. గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.
300 గజాలు కూడా లేని స్థలంలో 7 అంతస్తుల భవన నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారో జిహెచ్ఎంసి కమిషనర్,ఉన్నత అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రశ్నించారు. నగరంలో ఎక్కడ చూసిన విస్తృతంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ జిహెచ్ఎంసి కమిషనర్,జోనల్ కమిషనర్లు,హైడ్రా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. లంచాలు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు. అక్రమ నిర్మాణాలలో జోనల్ కమిషనర్లకు భారీగా వాటాలు అందుతున్నాయని అందుకోసమే పత్రికల్లో కథనాలు వచ్చిన చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు.
ఇటీవలి కాలంలో అగ్ని ప్రమాదాలు, నిర్మాణ ప్రమాదాలు పెరుగుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారుపేదల ఇళ్లను కూల్చడంలో బిజీగా ఉన్న ప్రభుత్వం, పెద్దఎత్తున జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై మాత్రం మౌనం పాటిస్తోందని మండిపడ్డారు.
టోలీచౌకి ఘటనపై జిహెచ్ఎంసి అధికారులు,జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్,ఎసిపి సెక్షన్ ఆఫీసర్, న్యాక్ ఇంజనీర్, చైన్ మెన్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.1 కోటి నష్టపరిహారం ప్రకటించాలని కోరారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ వ్యవహారాలపై తప్ప ప్రజల ప్రాణాల భద్రతపై శ్రద్ధ లేదని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసిందని ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ తీవ్రంగా విమర్శించారు.

## మైనార్టీ విధులను పూర్తి స్థాయిలో వినియోగించాలి





**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** మైనార్టీ విధులను పూర్తి స్థాయిలో ప్రభుత్వం వినియోగించాలని సియో (స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ఫరాజ్ అహ్మద్ అన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వం మైనారిటీ సంక్షేమానికి కేటాయించిన నిధులను విద్య, స్కాలర్షిప్,ఫీజు రియాంబర్స్ మెంట్ లను పూర్తిగా ఇవ్వకుండా నిధులు మిగిలి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ నియామకాలు, డీఎస్సీ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఉర్దూ మీడియం పోస్టుల ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. డీఎస్సీ 2024లో ప్రకటించిన 1.183 ఉర్దూ పోస్టుల్లో కేవలం 547 మాత్రమే భర్తీ చేస్తున్నారని మిగిలిన 666 ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. రాబోయే తెలంగాణ బడ్జెట్ లో విద్య,విద్యార్థి సంక్షేమం, యువజనాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ హమ్మదుద్దీన్, సెక్రటరీ ఫహీముద్దీన్, అసిస్టెంట్ సెక్రటరీ అబ్దుల్ ఘని, సయ్యద్ ఇమాదుద్దీన్, అబ్దుల్ సమీ తదితరులు పాల్గొన్నారు.

## వీర్లపల్లి .. అందుకో విద్యాభివందనం.

### బిజెపి సీనియర్ నేత చెంది మహేందర్ రెడ్డి అభినందన..

### విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిపై హర్షం.



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఒకవైపు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం.. మరోవైపు పాలిటెక్నిక్ కళాశాల..మరెన్నో విద్యాభివృద్ధి కార్యక్రమాలు..వీర్లపల్లీ.. అందుకో విద్యాభివందనం.. అంటూ బిజెపి సీనియర్ నాయకుడు, సీనియర్ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి రూ.29.70 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. విద్యాభివృద్ధి పట్ల మొన్నటి జూనియర్ కళాశాల నిర్మాణం, ఇప్పుడు పాలిటెక్నిక్ కళాశాల వంటివి చూస్తుంటే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు విద్యారంగం పట్ల ఉన్న శ్రద్ధ అర్థమవుతుందని, ఇది ఆయన ప్రత్యేకతను చాటుతుందని అన్నారు. విద్యారంగంలో ఈ ప్రాంతం వెనుకబడి ఉంది అనే అపోహలను దూరం చేయడంలో ఎమ్మెల్యే ముందున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా విద్యార్థులకు పరీక్షల సమయంలో విద్యుత్ సదుపాయం, ఇతర సదుపాయాలను కల్పించి వారు పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందరూ శభాష్ అనేలా విద్యారంగాన్ని ఎమ్మెల్యే తీర్చిదిద్దాలని కోరుతున్నట్లు వెల్లడించారు. వ్యక్తిగతంగానే కాకుండా, భారతీయ జనతా పార్టీ తరపున ఆయనను అభినందిస్తున్నట్లు వెల్లడించారు.

## చించోడ్ రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు..

### నానో ఎరువులు, ప్రకృతి వ్యవసాయం నూనె గింజల సాగుపై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఫరుక్ నగర్ వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని చించోడ్ రైతు వేదికలో రైతులకు నానో ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయం అలాగే నూనె గింజల పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడిందిఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మరియు నిపుణులు రైతులకు నానో ఎరువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. నానో యూరియా,నానో డీఏపీ వంటి నానో ఎరువులను సరైన మోతాదులో పంటలకు పిచికారీ చేయడం ద్వారా పంటల ఎదుగుదల మెరుగుపడటంతో పాటు,ఎరువుల వినియోగం తగ్గి ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. అలాగే పర్యావరణానికి హాని లేకుండా పంటల ఉత్పత్తి పెరుగుతుందని వివరించారు. అదేవిధంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం పద్ధతుల గురించి కూడా అవగాహన కల్పించారు. రసాయన ఎరువులు పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తూ గోమూత్రం, గోమయం వంటి సహజ వనరులను ఉపయోగించి జీవామృతం,ఘన జీవామృతం,బీజామృతం వంటి ద్రావణాలను తయారు చేసి పంటలకు వినియోగించడం వల్ల నేల సారం పెరిగి,పంటలు ఆరోగ్యంగా పెరుగుతాయని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం కాపాడబడటంతో పాటు రైతులకు ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో నూనె గింజల పంటల సాగుపై కూడా ప్రత్యేకంగా చర్చించారు. నువ్వులు, వేరుశెనగ, సూర్యకాంతి వంటి నూనె గింజల పంటలను సాగు చేయడం ద్వారా రైతులు మంచి ఆదాయం పొందవచ్చని అధికారులు వివరించారు. ప్రభుత్వం నూనె గింజల పంటల సాగును ప్రోత్సహించడానికి చేపడుతున్న పథకాలు, సబ్సిడీలు మరియు సాంకేతిక సహాయంపై కూడా రైతులకు వివరించారు.
సమావేశంలో రైతులు పంటల సాగు,ఎరువుల వినియోగం మరియు ప్రకృతి వ్యవసాయం అమలుపై పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అధికారులు రైతులకు పంటల దిగుబడులు పెంచుకోవడానికి ఆధునిక సాంకేతిక పద్ధతులను అనుసరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల వ్యవసాయ శాఖ అధికారి నిషాంత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు హైమావతి, ప్రణీత,చించోడ్ పరిసర గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు. రైతులకు శాశ్వతమైన వ్యవసాయ పద్ధతులు మరియు ఆధునిక సాంకేతికతలపై అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

## మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన ప్రముఖ వ్యాపార వేత్త పలబట్ల పాండురంగం అండ్ సన్స్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన అగ్గనూర్ బసవేశ్వర్ (బస్వశీ)నుషాద్ నగర్ ప్రముఖ వ్యాపారవేత్త పలమట్ల పాండురంగం ఆయన కుమారులు సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, మున్సిపల్ చైర్మన్ దంపతుల చిత్ర పటాన్ని బహుకరించిన ప్రముఖ వ్యాపార వేత్త పలబట్ల పాండురంగం,వారి కుమారుడు పల బట్ల శివ కుమార్.. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గా బసవేశ్వర్ పాలనలో మంచి పేరు తెచ్చుకోవాలని ఖ్యాతి గడించాలని ఆకాంక్షించారు ఆశీర్వదించారు.

# ఉప్పల్ నియోజకవర్గ జర్నలిస్టుల సంక్షేమంకు కృషి చేస్తా..

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.. -కన్నుల పండుగ కాప్రా ప్రెస్ క్లబ్ పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం..





**ప్రజావినికిడి,(హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కమ్యూనిటీ హాల్ లో కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం పదవీ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టులకు నిరంతరం అందుబాటులో ఉంటానని, సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాయాలని సూచించారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే,బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ, ఉప్పల్ నియోజకవర్గ జర్నలిస్టులతో ఉద్యమ కాలం నుంచి మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చర్లపల్లి మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి మాట్లాడుతూ జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వార్తలు రాయాలని సూచించారు. జర్నలిస్టులకు కష్టసుఖాల్లో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాప్రా మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి మాట్లాడుతూ, జర్నలిస్టులు గత దశాబ్దకాలంగా తాను చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రచారం కల్పించి తన ఉన్నతికి ఎంతో దోహదం చేశారని ప్రశంసించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కాప్రా జర్నలిస్టులతో సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జక్రిపోతుల ప్రభుదాస్,పన్నాల దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి,టీటీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుగొండ సతీష్ బాబు,బిజెపి డివిజన్ అధ్యక్షురాలు తుమ్మల సంధ్యారెడ్డి, చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్,బిజెపి సీనియర్ నాయకులు అంబటి వెంకటాచలం, కనుకుల రజనీకాంత్ రెడ్డి, జీవీఎన్ రావు, సుడుగు మహేందర్ రెడ్డి, బిజెపి హెచ్.బి కాలనీ డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్,సంపత్ రావు,రేగొండ వెంకులు, బిఆర్ఎస్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, మురళి పంతులు, బిఆర్ఎస్ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్, బిఆర్ఎస్ హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్ కరిపే,బిఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్,పార్టీ సీనియర్ నాయకురాలు షేర్ మణమ్మ, బిఆర్ఎస్ నాయకులు గోగికర్ శివకుమార్, ఎస్ఎ.రహీం,రేగళ్ల సతీష్ రెడ్డి,శివసేన రాష్ట్ర కార్యదర్శి పూస శ్రీనివాస్,బిజెపి నాయకులు సుర్వి శ్రీనివాస్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం.శివానంద్, బిఆర్ఎస్ నాయకులు సుంకర సుశీల్, ఆర్యవైశ్య సంఘం నాయకులు గంప కృష్ణ గుప్తా,రేబెల్లి శ్రీనివాస్ గుప్తా, తిరుమల నగర్ కాలనీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మహాత్మా గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్,తెలంగాణ మాజీ పారా మిలిటరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుర సైదయ్య గౌడ్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**భవాని నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..**

భవాని నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు జి. కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి కె. చిరంజీవి, కోశాధికారి సిహెచ్ వి. రామరాజు, ఉపాధ్యక్షులు బివి పుల్లారావు,కె. హనుమయ్య, సంయుక్త కార్యదర్శులు ఎన్. సదాలక్ష్మి,టి. శ్రీనివాస్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్.అశోక్ రెడ్డి,స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ జి.వెంకట్ రెడ్డి, సలహాదారులు వి. శేఖర్,వి. శ్రీరాములు,బి. శ్రీనివాస్ గుప్తా, ఎన్.జి.బాల గంగాధర్ రావు,పి. శివప్రసాద్,ఎన్. సురేందర్,కాలనీ నాయకులు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

**గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం..**

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కమిటీని ఘనంగా సన్మానించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షులు గున్నా రాజేందర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి యానాల ప్రభాకర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం. మధు,సుభాష్ చంద్రబోస్, ప్రభాకర్ తదితరులు హాజరై ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు.

**ఘనంగా పదవీ ప్రమాణ స్వీకారం..**

కాప్రా ప్రెస్ క్లబ్ కార్యవర్గంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు ఏంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, అధ్యక్షులుగా మెరుగు చంద్రమోహన్, ఉపాధ్యక్షులుగా యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్,గార్లపాటి శ్రీనివాస్ రావు, గోవిందుకుంట్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ముత్యం ముఖేష్ గౌడ్,సంయుక్త కార్యదర్శిగా డి. శ్రీనివాస్,కె. వెంకట్,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఓ.నరసింహ,కీర్తి శ్రీనివాస్, కోశాధికారి రామచంద్రమూర్తి, కార్యవర్గ సభ్యులుగా గంగి కృష్ణ,బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జి. కె.శ్రీనివాస్,స్వప్న, వాణి,సీనియర్ జర్నలిస్టులు పటేల్ నరసింహ, యాట రాజు, వెంకటాపురం రవి, రామకృష్ణ,శ్రీహరి, రవి యాదవ్, వాసు,ఎండి. రియాజ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ చట్టాలు పట్టించుకోని అధికారులు

## రెండుసార్లు సీజ్ చేసిన భవనం నిర్మాణం పూర్తి.. - చర్యలు తీసుకోకుండా మౌనం వహిస్తున్న అధికారులు..

## స్థానిక ఎమ్మెల్యే పేరుతో అక్రమ నిర్మాణాలు చేయిస్తున్న అధికారులు..












**ప్రజావినికిడి (కాప్రా):**

జిహెచ్ఎంసి చట్టాలను పాటించాల్సిన అధికారులే వాటిని లెక్క చేయడం లేదు. అక్రమ నిర్మాణదారులు లంచం ఇస్తే చాలు ఎలాంటి చట్టాలు పాటించాల్సిన అవసరం లేదు. అందుకు అనుగుణంగా ఉన్నత అధికారులు కూడా మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. దానికి తోడు మున్సిపల్ చట్టంపై ప్రజలకు విశ్వాసం పూర్తిగా సన్నగిల్లిపోయింది. అధికారులకు డబ్బులు ఇస్తే అవినీతి అక్రమాలకు 'సై' ఇంకా చట్టాలు ఎందుకు అన్నట్లుగా మార్చేశారు.

కాప్రా సర్కిల్ పరిధిలో కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల కథ మరోసారి వెలుగులోకి వచ్చింది. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు రెండుసార్లు సీజ్ చేసిన భవనం తిరిగి యదేచ్ఛగా ప్రారంభానికి సిద్ధమవుతుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "చట్టాలు ఉన్నాయా.? లేక అధికారుల చేతుల్లో బొమ్మలేనా.?" అన్న ప్రశ్నలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. అయిన ఉన్నత అధికారులు మాత్రం స్పందించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

### రెండుసార్లు సీజ్ మళ్లీ ఓపెన్ ఇదే లంచాల స్టైల్..

జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం నిబంధనల ప్రకారం అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే సీజ్ చేసి, తదుపరి కూల్చివేత చర్యలు తీసుకోవాలి. కానీ కాప్రా సర్కిల్‌లో మాత్రం కథ వేరేలా ఉంది. రెండుసార్లు సీజ్ చేసిన భవనంలో అధికారులు దాదాపు 10 లక్షల వరకు లంచాలు తీసుకొని

అదే భవనంలో తిరిగి పనులు ప్రారంభానికి సహకరిస్తున్నారన్న స్థానికుల ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులను వివరణ కోరగా అధికారుల మౌనం

ఈ పరిణామాలు మున్సిపల్ చట్టాల పట్ల ప్రజల్లో తీవ్ర అపనమ్మకాన్ని కలిగిస్తున్నాయి. అయితే ఇందులో ఏ ఏ అధికారికి ఎంతస్థాయిలో మామూళ్ళు అందాయో అన్న అనుమానాలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

### డిప్యూటీ కమిషనర్,ఏసిపి, సెక్షన్ ఆఫీసర్ పై ఆరోపణలు

స్థానికుల ఆరోపణల ప్రకారం, కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన డిప్యూటీ కమిషనర్,ఏసిపి, సెక్షన్ ఆఫీసర్ స్థాయిలోనే వ్యవహారం 'సెటిల్' అవుతోందని ప్రచారం జోరందుకుంది. ప్రత్యేకంగా సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ ప్రైవేటు వ్యక్తులతో కలిసి వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. అధికారికంగా రెండుసార్లు సీజ్ చేసిన భవనం తిరిగి ప్రారంభం కావడం వెనుక భారీ లావాదేవీలు జరిగాయా.? అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. వాస్తవానికి ఒక్కసారి ఫీజ్ చేసిన భవనాన్ని తిరిగి ప్రారంభిస్తే యజమాని లేదా బిల్డర్ పై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయాలి. మరి దీనిపై ఎందుకు నమోదు చేయలేదు ఒకవేళ కేసు నమోదు చేస్తే మరి పోలీసులు ఎందుకు దీనిపై కఠినంగా వ్యవహరించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే రాజకీయ నాయకుల పేరు చెప్పి అధికారులే అక్రమాలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

### జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు,చర్యలు శూన్యం

కాప్రా సర్కిల్ లో జరుగుతున్న అవినీతి అక్రమ వ్యవహారంపై స్థానికులు ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తాకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు కనిపించలేదని, ఫిర్యాదులు ఫైళ్లకే పరిమితమయ్యాయా.? లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గారా.? అన్న ప్రశ్నలు స్థానికల నుండి ఉత్పన్నమవుతున్నాయి. జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుంటే ఇక జిహెచ్ఎంసి లో అవినీతి అక్రమాలే రాజ్యమేలుతాయని బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### స్థానిక ఎమ్మెల్యే హస్తమా.?

అక్రమ నిర్మాణదారులకు "స్థానిక ఎమ్మెల్యే ఆశీస్సులు ఉన్నాయ్" అంటూ ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలు పరిస్థితిని మరింత అనుమానాస్పదంగా మారుస్తున్నాయి. ఇది కేవలం ప్రచారమా.? లేక నిజంగానే రాజకీయ ఆశ్రయం ఉందా.? అనేది ప్రజలకు తెలియాల్సిన విషయం అయితే స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేరు వినిపిస్తున్న ఆయన అక్రమ నిర్మాణాల వ్యవహారాన్ని ఖండించకపోవడం కూడా పలు అనుమానాలు తాగిస్తోంది. ఇదే కాకుండా కొంతమంది ఎమ్మెల్యే చెంచాలు ఎమ్మెల్యే పేరుని వాడుకొని ఇలా అక్రమాలకు పాల్పడుతున్నారా.? లేక అధికారులు ఎమ్మెల్యే పేరు చెప్పి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారా.? అన్నదానిపై ఎమ్మెల్యే ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తే బాగుంటుందని ప్రజలు సూచిస్తున్నారు.


### చట్టాలపై ప్రజల నమ్మకం ఎక్కడ.?

ఒక భవనాన్ని రెండుసార్లు సీజ్ చేసి కూడా తిరిగి ప్రారంభమవుతుంటే ప్రభుత్వచట్టాల గౌరవం ఎక్కడ.? ఉంటుందని ఇంత జరుగుతున్నఅధికారుల బాధ్యత ఎక్కడ.? ఉందనిప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడాన్ని ఎవరు ఆపాలి.? అన్నదానిపై ఎప్పుడు ప్రజలలో సందిగ్గం నెలకొన్నది.

అక్రమ నిర్మాణాలు కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, భవిష్యత్తులో ప్రాణ నష్టాలకు కూడా కారణమవుతాయి. నగరంలోని చాలా అక్రమ నిర్మాణాలలో ప్రమాదాలు జరిగి అనేకమంది ప్రాణాలు పోయిన ప్రభుత్వంలో మాత్రం స్పందన రాలేదు. అయిన అధికారుల నిర్లక్ష్యం ఎందుకు.? అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండుసార్లు సీజ్ చేసిన భవనం వివరాలను ప్రజలకు బహిరంగంగా వెల్లడించాలి. సహకరిస్తున్న అధికారుల పై విజిలెన్స్ విచారణ చేపట్టాలని అక్రమ నిర్మాణంపై తక్షణ కూల్చివేత చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు మరి దీనిపై ఉప్పల్ జోనల్ కమిషనర్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## బూర్గుల గ్రామంలో అంగడి బజారు(సంత)

# ప్రారభోత్సవంలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రైతులు,తమ ఉత్పత్తులను వారంలో ఒకరోజు ఒకేచోట అమ్మడానికి ఏర్పాటుచేసిన అంగడి (సంతను) వినియోగదారులు ఉపయోగించుకొవాలని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు.ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో ఏర్పాటు చేసిన అంగడి బజారు (సంత) ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన తాజా వ్యవసాయ ఉత్పత్తులు దొరికే ప్రదేశం అంగడని ఇటువంటి అంగడి (సంతను)లో అనేక రకాల వ్యవసాయ ఉత్పత్తులు వినియోగదారులకు అందుబాటులోకి తేవడానికి గ్రామ పెద్దలు అదేవిదంగా పాలకవర్గం ఆలోచన మేరకు ఏర్పాటుచేసిన ఈ అంగడి బజారును(సంతను) వినియోగించుకొని గ్రామ అలాగే రైతన్నల అభివృద్ధిలో పరిసర గ్రామాల ప్రజలు భాగస్వామ్యం అవ్వాలని కోరుకున్నారు.అదేవిధంగా నూతనంగా ఎన్నుకోబడినకు పాలకవర్గానికి శాలువుతో సత్కరించి సన్మానించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బూర్గుల గ్రామ సర్పంచ్ సి.రాజగోపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ శివలీల రాజేందర్,మరియు పాలక మండలి,మాజీ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్,కసిరెడ్డి గూడ సర్పంచ్ లింగం గౌడ్,కుందేళకుంట సర్పంచ్ లక్ష్మి లక్ష్మణ్ నాయక్,మాజీ సర్పంచ్ ద్యాగ శంకర్,నేరెళ్ల చెరువు సర్పంచ్ భూపాల్ యాదవ్,మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్,సి. పోచయ్య,సి. ప్రభాకర్,సి. ఎల్లయ్య,లోకేష్ నాయక్,రమేష్ గ్రామ ప్రజలు పలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి ప్రణాళికతో.. ప్రజా పాలన వైపు..

### ప్రారంభం కానున్న 99 రోజుల కార్యక్రమం..

### మున్సిపల్ చైర్మన్ బస్వం ఆధ్వర్యంలో తొలి ప్రగతి కార్యక్రమం..

### ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పురపాలిక కు ప్రగతి ప్రగతి వెలుగులు పంచాలన్న ఉద్దేశంతో భిన్న రూపాలలో వివిధ కార్యక్రమాలను రూపొందిస్తూ 99 రోజుల కార్యక్రమాన్ని షాద్ నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శు క్రవారం నుంచి ప్రారంభించనున్నారు .ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరుతో చేపట్టబోయే ఈ కార్యక్రమంలో తొలివిడతగా ఆరవ తేదీ నుంచి 15వ తేదీ వరకు పరిసరాల పరిశుభ్రత,ఫైల్స్ క్లియరెన్స్ తదితర కార్యక్రమాలను చేపడుతున్నారు. కమిషనర్ ఆఫ్ డైరెక్టరేట్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ అగునూరు బస్వం నిర్వహణలో జరగనున్న మొదటి కార్యక్రమం. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారుకౌన్సిలర్లు, మీడియా ప్రతినిధులు, ప్రముకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ సునీత రెడ్డి కోరారు.



## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఫరూఖ్ నగర్ మండలం దూసుకల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన లలిత ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన కొత్తగా నిర్మించిన ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులుతో ముచ్చటించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.ప్రతి కుటుంబం సొంత ఇంట్లో సంతోషంగా జీవించాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఇల్లు అనేది కేవలం నివాస స్థలం మాత్రమే కాకుండా కుటుంబ అభివృద్ధికి పునాది అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తూ,తమ కలల ఇల్లు నెరవేరినందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులుమాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,చందు యాదవ్,అంజి,ఫాయిజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సంతలు పల్లె జీవనశైలిలో ఒక భాగం

### షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ "అందె మోహన్" బూర్గులలో నూతనంగా ప్రారంభించిన "సంత" సందర్శన

### అందే మోహన్ ను ఘనంగా సన్మానించిన బూర్గుల సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ శివలీల రాజేందర్..







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
గ్రామీణ ప్రాంతాల్లో వారానికి ఒకసారి జరిగే సంతలు పల్లె జీవనశైలిలో ఒక భాగం అని షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని బూర్గుల గ్రామాన్ని గ్రామ పాలకవర్గం ఆహ్వానం మేరకు హాజరయ్యారు. బూర్గుల గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ శివ లీల రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామ వార్డు సభ్యుల నేతృత్వంలో పెద్ద ఎత్తున గ్రామంలో సంతను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోహన్ ను పాలకవర్గం ఘనంగా సన్మానించింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి అందే మోహన్ మాట్లాడుతూ,ఇవి నిత్యావసరాలు, తాజా కూరగాయలు, దుస్తులు, వ్యవసాయ పనిముట్లను తక్కువ ధరకే అందించే ఒక పెద్ద జాతరలా సాగుతాయనీ దళారీలు లేకుండా రైతులు తమ ఉత్పత్తులను నేరుగా ప్రజలకు అమ్ముకోవడంతో, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇది ప్రధాన షాపింగ్ కేంద్రంగా మారుతుందనీ అందే మోహన్ తెలిపారు. గ్రామంలో రైతులు ఆర్థికంగా ఎదుగుతారని తెలిపారు. ప్రజలకు తాజా కూరగాయలు లభిస్తాయని ఇంకా మరెన్నో ఉత్పత్తులు సంత రోజు దొరుకుతాయని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటైన గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఎంతో ఆలోచించి సంతను ఏర్పాటు చేయడం విశేషమని అన్నారు. ప్రతివారం ఈ సంత వల్ల గ్రామ ఆర్థిక పరిస్థితులు కూడా మారుతాయి అని అన్నారు. గ్రామాన్ని సందర్శించినందుకు గ్రామ పెద్దలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తాము పిలవగానే గ్రామానికి విచ్చేసి సంత కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ సంతను ప్రతివారం ఉపయోగించుకోవాలని ఇంకా ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే తనవంతు కృషి చేస్తానని భవిష్యత్తులో ఈ సంత మరింత ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు మహర్దశ..

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- షాద్ నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ భవనానికి రూ.29.70 కోట్ల నిధులు విడుదల..
- షాద్ నగర్ నియోజకవర్గంలో సాంకేతిక విద్యకు అత్యధిక ప్రాధాన్యత..
- ఎమ్మెల్యే శంకర్ కు అభినందనల వెల్లువ..
- ఎమ్మెల్యేను అభినందించిన టిడిపి మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి..
- ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పరమేశ్వర్ రావు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ నియోజకవర్గంలో పాలిటెక్నిక్ డిప్లొమా స్థాయి సాంకేతిక విద్యను పెద్ద ఎత్తున అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 29.70 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని ఇది ఎంతో శుభ పరిణామం అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. గురువారం సాయంత్రం షాద్ నగర్ ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ విడుదల చేసిన రూ. 29.70 కోట్ల రూపాయలు ఉత్తర్వులను మీడియాకు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రభుత్వం ఉన్నత సాంకేతిక విలువలతో విద్యను అందించేందుకు కృషి చేస్తుందనిశ్రీ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత కేబినెట్ శాఖ మంత్రుల సహకారంతో లింగారెడ్డి గూడ వద్ద (అలీ సాబ్ గూడ) వద్ద 3 ఎకరాలలో ప్రభుత్వం నూతనంగా నిర్మించనున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు 29 కోట్ల 70 లక్షల రూపాయలు మంజూరు చేయడం గొప్ప విషయమని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. దాదాపు 250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ అత్యున్నత పాఠశాల నిర్మాణం కొందుర్గ్ లో జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా సొంత ప్రయత్నంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు.అలాగే కోట్లది రూపాయలతో ఇండోర్ స్టేడియం అత్యాధునికంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. పేదవాళ్లకు నాణ్యమైన విద్య అందించాలన్న కృత నిశ్చయంతో విద్యాభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో నిరాటకంగా కొనసాగుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖను పర్యవేక్షిస్తున్నారని దీనివల్ల



సమాజంలో విద్యకు మంచి ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు.

### ప్రకటించి గాలికి వదిలేశారు..

గత ప్రభుత్వంలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేశామని ప్రజల బాలు పలికిన గత పాలకులు కనీసం స్థలం కూడా కేటాయించాలని దౌర్భాగ్య పరిస్థితి ఎదురైందని,తను ఎమ్మెల్యే అయ్యాక లింగారెడ్డి గూడ వద్ద మూడు ఎకరాల స్థలాన్ని పాలిటెక్నిక్ కళాశాలకు సమకూర్చే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా స్థల కేటాయింపు విషయంలో ఎదురైన అనేక అవతారాలను తొలగించడం జరిగిందని తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలకు ఇలాంటి రూపురేఖలు లేకుండా పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితం చేశారని తాను ఎమ్మెల్యే అయ్యాగా మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుని ఆ తర్వాత ప్రభుత్వంతో ప్రత్యేకంగా మాట్లాడగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి 29 కోట్ల 70 లక్షల రూపాయలు ఇప్పుడు మంజూరు చేస్తూ జీవో జారీ చేయడం మంచి విషయమని అన్నారు.

### ఎమ్మెల్యేకు ప్రత్యేక అభినందనలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు పలువురు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్ ను తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ చల్ల వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. లింగారెడ్డి గూడ గ్రామంలో 29 కోట్ల 70 లక్షల రూపాయలతో భవన నిర్మాణ పనులకు ఉత్తర్వులు జారీ కావడం పట్ల ఎమ్మెల్యే కృషిని అభినందిస్తూ వెంకటేశ్వర రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పరమేశ్వరరావు ఎమ్మెల్యేను శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో అనేక కళాశాలలకు ఈ అవకాశం దక్కలేదని కానీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంకృషితో ఏకంగా నిధులు కూడా మంజూరు కావడం శుభ పరిణామం అని తెలిపారు.ఈ వీడియో సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బస్వం,వైస్ చైర్మన్ అందె మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, సీనియర్ నేత దంగు శ్రీనివాస్ యాదవ్, మహమ్మద్ ఇబ్రహీం,సయ్యద్ ఖదీర్,లింగారెడ్డి గూడ ఉపసర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# "శ్రీ గాయత్రి స్కూల్" ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
130 – సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్ లో లక్ష్మీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ గాయత్రి స్కూల్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడంలో శ్రీ గాయత్రి స్కూల్ అత్యున్నతంగా పనిచేస్తుందని విశ్వసిస్తున్నానని అన్నారు.పాఠశాల ఒక దేవాలయం.. అందులో విద్యను బోధిస్తున్న గురువులు దైవంతో సమానం.. ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. పిల్లల భవిష్యత్తు రూపకల్పనలో పాఠశాల యాజమాన్యం, టీచర్లతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు.విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా వారిని తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పసుపులేటి లక్ష్మి, పసుపులేటి నరేంద్ర కృష్ణ, పసుపులేటి నవీన్ కుమార్, కె.వి రమణ చారి, హనుమంతరావు, నరసింహ చార్యులు,జానకి రాములు,అశ్విని సుబ్బారావు,అనిల్ కుమార్, నాగరాజు,షణ్ముఖ శ్రీనివాస్, మధుసూదన్, రాజశేఖర్ రెడ్డి, దుర్గారావు, ప్రశాంత్,వాసు, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు అడప శేషు,గుబ్బల లక్ష్మీనారాయణ, కుంతి మల్లేష్, దుబాయ్ శ్రీను, సురేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

# ఆపద ఉన్న వారికి ఆరోగ్య రక్ష ఎల్వోసీ

## :బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు.. నాయకులు..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పీ విప్ కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయించిన దాదాపు 2,75,000/- (రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు) విలువగల రెండు ఎల్ఓసి చెక్కులను గురువారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ఎల్ఓసి పత్రాల అందజేత కార్యక్రమానికి ఆయా డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ప్రజా నాయకుడు, మన ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అని, ఆర్థిక ఇబ్బందులతో మెరుగైన వైద్యం కోసం ఎదురు చూస్తున్నవారు ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.127- రంగారెడ్డి డివిజన్..రంగారెడ్డి నగర్ డివిజన్ కు చెందిన రాజబోయిన సాయిరాం తండ్రి చంద్రయ్య కు రూ.2.00 లక్షలు మంజూరు.129 – సూరారం డివిజన్..
సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన జలనీల రాములు తండ్రి కిష్టయ్య కు రూ.75,000/- ( డెబ్బై ఐదు వేల రూపాయలు) మంజూరు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ఎర్వ శంకరయ్య, నాయకులు ఓంకార్ రెడ్డి,క్రాంతి యాదవ్,ఎర్వ సాయి కిరణ్ (బంటి) తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి 99 రోజుల ప్రజాపాలన

## ప్రత్యేక లోగో ఆవిష్కరించిన ప్రభుత్వం




హైదరాబాద్,**మార్చి 05ప్రజావినికిడి,**
99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోగోను ప్రభుత్వం ఆవిష్కరించింది. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగనున్నారు. మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లకు ఇటీవలే సిఎం నిర్దేశం చేశారు.మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగు మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు కొలన్ హన్మంత్ రెడ్డి కి ఆహ్వానం



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మరియు నల్లమల్లి ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఈ నెల 18-03-2026, బుధవారం నాడు ప్రగతి నగర్‌లోని శ్రీకృష్ణ గార్డెన్స్ ఏసీ ఫంక్షన్ హాల్లో జరగనున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా కోరుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.
ఈ సందర్భంగా నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి (వాసవి క్లబ్ జోనల్ చైర్పర్సన్ ట్రస్ట్ ఫౌండర్ చైర్పర్సన్), దేవరశెట్టి స్రవంతి, రాధిక, అనంతలక్ష్మి (ప్రోగ్రాం కోఆర్డినేటర్స్), వాసవి క్లబ్ సమైక్యశక్తి ప్రగతి నగర్ అధ్యక్షులు ఉప్పల వినయ్, జనరల్ సెక్రటరీ పోలా వెంకట్, వాసవి క్లబ్ వనిత సమైక్యశక్తి అధ్యక్షురాలు పోలా సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులు పంపిణీ..




**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం కాలనీ, సూరారం గ్రామం, షాపూర్ నగర్, నెహ్రూ నగర్, గాజులరామారం, జగద్గిరిగుట్ట ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులను పంపిణీ చేసిన బి కే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ సంవత్సరం 10వ తరగతి తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి తమ ట్రస్ట్ ద్వారా బహుమతులు ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తామని తెలియజేశారు. అదేవిధంగా మధ్యతరగతి పేద విద్యార్థులకు అండగా ఉండి వారి చదువుకు అన్ని విధాల బికేఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి,సంతోష్ ముదిరాజ్, సురేందర్ రెడ్డి, గజ, పృథ్వీ ,మహేష్ , సందీప్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

# 2027 కల్లా నాంపల్లి స్టేషన్ ఆధునీకరణ

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,**మార్చి 05ప్రజావినికిడి,** హైదరాబాద్ నాంపల్లి రైల్వే స్టేషన్‌ను 2027 చివరికల్లా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఎయిర్‌పోర్ట్ తరహాలో ఆధునిక హంగుల్నీ కల్పిస్తామని వెల్లడించారు. నాంపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులపై అధికారులతో ఆయన సమీక్షించారు. తొలి దశలో రూ.327 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, దశల వారీగా స్టేషన్ రూపు రేఖలే మారుస్తామని స్పష్టం చేశారు. నాంపల్లి రైల్వేస్టేషన్ నుంచి మెట్రో స్టేషన్‌కు స్కై వాక్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే సికింద్రాబాద్ ఆధునీకరణ పనులు జోరుగా సాగుతున్నాయని అన్నారు. అలాగే చర్లపల్లిని అత్యాధునకంగా తయారు చేశామని అన్నారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనులు సాగుతున్నాయని అన్నారు.

# టోలీచౌకిలో ఘోర ప్రమాదం..

## భవనంపై నుండి పడి కార్మికులు మృతి



హైదరాబాద్,**మార్చి 05ప్రజావినికిడి,**
హైదరాబాద్‌లోని టోలీచౌకిలో ఘోర ప్రమాదం జరిగింది. నాలుగు అంతస్తుల భవనం నిర్మాణం కోసం కట్టిన గోవా కర్రలు కూలి నలుగురు కార్మికులు మృతి చెందగా, ఆరుగురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం సమయంలో 10 నుండి 12 మంది కార్మికులు పని చేస్తున్నట్లు తెలుస్తోంది.
భవనం నిర్మాణం కోసం గోవా కర్రలతో కట్టిన పరంజా కుప్పకూలడంతో ఘటనా స్థలంలోనే ముగ్గురు చనిపోయారు. ఆసుపత్రికి తరలిస్తుండగా ఒకరు మృతి చెందారు. ప్రమాదంలోని బాధితులంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వారని తెలుస్తోంది. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా భవనం నిర్మిస్తుండటమే ఈ ప్రమాదానికి కారణమనే వాదనలు వినిపిస్తున్నాయి.ప్రమాదం గురించి తెలియగానే పోలీసులు, రెవెన్యూ, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుంది. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బిల్డర్ పరారీలో ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి.

# టీ20 వరల్డ్ కప్‌ఫైనల్ చేరిన భారత్..

- బెతెల్ మెరుపు సెంచరీ వృథా
- ముంబై వేదికగా ఇంగ్లండ్ తో జరిగిన సెమీఫైనల్లో భారత్ విజయం
- మొదట బ్యాటింగ్ చేసి 253 పరుగుల భారీ స్కోరు సాధించిన టీమిండియా
- భారత్ తరపున సంజు శాంసన్, ఇంగ్లండ్ తరపున బెతెల్ మెరుపు ఇన్నింగ్స్
- ఆఖరి ఓవర్లో ఉత్కంఠ నడుమ 7 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి




ముంబై,**మార్చి 05ప్రజావినికిడి,**
ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఐసీసీ పురుషుల టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్లో పరుగుల వరద పారింది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన ఈ హైస్కోరింగ్ సమరంలో ఇంగ్లండ్ పై భారత్ 7 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్ లోకి ప్రవేశించింది. ఇంగ్లండ్ బ్యాటర్ జాకబ్ బెతెల్ (105) వీరోచిత సెంచరీతో పోరాడినప్పటికీ, ఆఖరి ఓవర్లో రనౌట్ రూపంలో వెనుతిరగడంతో ఇంగ్లండ్ ఆశలు ఆవిరయ్యాయి.254 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (5), కెప్టెన్ బట్లర్ (25), హ్యారీ బ్రూక్ (7) త్వరగానే పెవిలియన్ చేరారు. ఈ దశలో జాకబ్ బెతెల్ ఒంటరి పోరాటం చేశాడు. భారత బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 48 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 105 పరుగులు చేసి మ్యాచ్ ను మలుపు తిప్పాడు. అతనికి విల్ జాక్స్ (35) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి దూకుడుతో ఒకానొక దశలో ఇంగ్లండ్ గెలిచేలా కనిపించింది.
అయితే ఆఖరి ఓవర్లో ఇంగ్లండ్ విజయానికి 30 పరుగులు అవసరం కాగా, శివమ్ దూబే బౌలింగ్ కు దిగాడు. మొదటి బంతికే డేంజర్ మ్యాన్ బెతెల్ రనౌట్ కావడంతో మ్యాచ్ భారత్ వైపు తిరిగింది. జోఫ్రా ఆర్చర్ చివర్లో వరుసగా మూడు సిక్సర్లు బాదినప్పటికీ, అప్పటికే ఆలస్యం కావడంతో ఇంగ్లండ్ 246 పరుగులకే పరిమితమైంది. మొత్తమ్మీద ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 246 పరుగులు చేసింది. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా 2 వికెట్లు తీయగా, బుమ్రా, అర్ష్‌దీప్, అక్షర్, వరుణ్ తలో వికెట్ పడగొట్టారు.
అంతకుముందు, టాస్ గెలిచిన ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకోగా, భారత బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఓపెనర్ సంజు శాంసన్ ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 42 బంతుల్లోనే 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 89 పరుగులు చేసి ఇన్నింగ్స్ కు గట్టి పునాది వేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ (39), శివమ్ దూబే (43) దూకుడుగా ఆడగా, చివర్లో తిలక్ వర్మ (7 బంతుల్లో 21), హార్దిక్ పాండ్యా (27) మెరుపులతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఆర్చర్ 61 పరుగులు సమర్పించుకోగా, జాక్స్, రషీద్ చెరో రెండు వికెట్లు తీశారు.
ఈ విజయంతో భారత్ టైటిల్ పోరుకు సిద్ధమైంది. టీ20 ప్రపంచకప్ లో టీమిండియా వరుసగా రెండోసారి ఫైనల్ చేరింది. 2024లో టీమిండియా ఛాంపియన్ గా నిలవడం తెలిసిందే. ఇక, టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా.... న్యూజిలాండ్ తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ టైటిల్ సమరం మార్చి 8న అహ్మదాబాద్ లో జరగనుంది.

# ప్రజలను ముంచే ..
# మూసీ అభివృద్ధి తగదు !



**మార్చి 05ప్రజావినికిడి,**
అభివృద్ధి పేరిట అరాచకాలు, దాని వెనక సంపాదన లక్ష్యాలు..తప్ప ప్రజల పక్షాన ఆలోచించే ప్రభుత్వాలు కానరావడం లేదు. ప్రజలకు ఏం చేస్తే బాగుపడతారన్న ఆలోచనలు చేయడం లేదు., తాయిలాలతో ఓట్లు దండుకుని పాలన చేసే రోజులు పోవాలి. స్వాతంత్ర్యం లభించి 79 ఏళ్లు పూర్తి కావస్తున్న వేళ .. ఇంకా పేదరికం తాండవించ డానికి పాలకుల దూదరదృష్టి, చిత్తశుద్ధి లోపమే ప్రధాన కారణం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వస్తున్న డబ్బును సమర్థంగా నిర్వహించడం లేదు. నేటికీ కిలో రూపాయి బియ్యం అందించడం ప్రజలను అవమాన పర్చడమే. పేదరికం పేరుతో నాలుగు రాళ్లు విదిలించి తమ పబ్బం గడుపుకోవడం, దాని వెనక ఉన్న అధికారదాహం గుర్తించాలి. పథకం ఏదైనా ప్రజలను మభ్య పెట్టడం ఒకటయితే..అధికారం అంటిపెట్టు కోవడం దాని లక్ష్యంగా మారింది. అన్నింటికి మించి తెలంగాణ రావాలని, కావాలని కొట్లాడిన ప్రజలంతా దగాపడ్డారు. మోసపోయారు. కానీ తెలంగాణ పేరుతో తీపికబుర్లు చెప్పిన వారంతా అందలం ఎక్కారు. కెసిఆర్ కుటుంబం ఇందులో ముందున్నది. లక్షల కోట్ల అప్పు మన నెత్తిన పెట్టి, అధికారం పోయినా తామే అభివృద్ధి చేశామని నంగనాచి కబుర్లు చెబుతోంది. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల పేరుతో ఊర్లు ఖాళీ చేయించారు. భూములు గుంజుకున్నారు. వారిని రోడ్డు పడేశారు. ఊళ్లకు ఊళ్లు మాయమయ్యాయి. ఆ ప్రాజెక్టుల్లో మా ఊరు ఉందని చూసుకుని మురిసేలా ..వారి జీవితాలను మాత్రం బాగు చేయాలేదు. ఏనాడు కూడా ఆ ప్రజల గురించి కెసిఆర్ ఆలోచించలేదు. ఫార్మాసిటీ పేరుతో కూడా అలాగే భూములను లాగేసుకున్నారు. ఇక కెసిఆర్‌ను తిట్టి, ఆయన తెలంగాణను అడ్డంగా దోచుకున్నాడని చెప్పి, ప్రజల మద్దతు పొంది అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి చేస్తున్నదేమిటి? ఆయన కూడా అదే దారిలో పాలన సాగిస్తున్నాడు. అన్నీ మంచే చేస్తున్నానని చెప్పే ప్రచార క్రమంలో ప్రజలను విస్మరిస్తున్నారు. ప్రజలను విస్మరించి, వారిని గోసపెట్టి చేపట్టే పనులతో ఏం బావరుకుందామని అనుకుంటున్నారో చెప్పాలి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో కానీ, మూసీ నుంచి మురికిని తరిమి వేయడంలో కానీ ప్రజలకు అభ్యంతరం ఉండదు. ఎక్కడో సర్దార్ సరోవర్ ప్రాజెక్టులో అత్యంత ఎత్తయిన పటేల్ విగ్రహాన్ని కట్టారని, హైదరాబాద్‌లో అంతకు మించి గాంధీ విగ్రహం కట్టడం లక్ష్యంగా చేస్తున్న ప్రయత్నంలో ఆంతర్యం బోధపడనిది కాదు. మూసీ అభివృద్ధి వరకు బాగానే ఉంది. కానీ భారీ విగ్రహాలతో సాధించేదేముంది. గాంధీకి భారీ విగ్రహం లేకుంటే ఆ మహాత్ముడికి వచ్చే నష్టం ఏమీ లేదు. కానీ ఈ విగ్రహం పేరుతో, మూసీ ప్రక్షాళన పేరుతో వేలాదిమంది ప్రజలను నిరాశ్రయులను చేయాలన్న కుటిల యత్నాలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందే. మూసీ పరివాహక ప్రాంతంలో తరలించా లనుకుంటున్న ప్రజలకు ముందుగా ఎక్కడ ఇళ్లు నిర్మిస్తారో చెప్పండి. ఉన్న భూములను వేలం వేస్తూ పోతున్న రేవంత్ ప్రభుత్వం ఈ పేదలకు ఎక్కడ భూములు ఇస్తుందో ముందు చెప్పాలి. హైదరాబాద్ నగర అభివృద్ధిలో భాగంగా పేరుతో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న మూసీ నది అభివృద్ధి ప్రణాళిక కారణంగా ఎన్నివేల కుటుంటంబాలు రోడ్డున పడతాయో చెప్పాలి. ఖమ్మం జిల్లాలో రాత్రికి రాత్రి భూదాన్ భూముల పేరుతో ప్రజలను రోడ్డున పడేశారు. ఉన్న జాగాల్లోనే వారిని ఎందుకు ఉండనీయడం లేదు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని చెప్పడం దగా చేయడం తప్ప మరోటి కాదు. ఉన్న భూములను అమ్ముకోవడం, ఉన్నావారిని ఖాళీ చేయించడం ద్వారా తెలంగాణ ప్రజలను రాచి రంపాన పెడుతున్న ఈ ప్రభుత్వ చర్యలను ప్రజలు నిలదీయాల్సిందే. నగరంలో మూసీ ప్రక్షాళన పేరుతో గాంధీ సరోవర్ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా ప్రచారం చేస్తున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి, రివర్ ఫ్రంట్‌గా తీర్చిదిద్ది, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వం సంకల్పం మంచిదే అయితే ప్రజలు కూడా స్వాగతిస్తారు. కానీ అభివృద్ధి పేరుతో వారి గూడును చెదరగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. నిజంగానే వారిని



ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం చేస్తే ప్రణాళిక గొప్పగా ముందుకు సాగుతుంది. మూసీ అభివృద్ధి మంచి సంకల్పమే అయితే ఖాళీ చేయించే వారికి భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు, ఫ్లాట్‌కు ఫ్లాట్ ఎక్కడ ఇస్తారో ముందుగా ప్రకటించాలి. అక్కడ కాలనీలు అన్ని వసతులతో నిర్మించాలి. మీరు ఇవ్వాలనుకుంటున్న పిచ్చుక గూడు ఇందిరమ్మ ఇళ్లతో ప్రజలను మభ్య పెట్టరాదు. మూసీ నదిని శుద్ధి చేయాల్సిందే. ఈకంపును దూరం చేయాల్సిందే. పర్యావరణ పునరుద్ధరణ జరగల్సిందే. వరద నియంత్రణ చేయల్సిందే. పర్యాటకాభివృద్ధి కూడా రావాల్సిందే. ఇవన్నీ నగర ప్రజలు కోరుకుంటున్నవే. మీరు చేస్తానంటే వద్దని అనడం లేదు. కానీ ప్రజలను ఏమార్చి వారిని తరిమి కొట్టి ఇదంతా చేయడం ద్వారా వచ్చే ప్రయోజనాలను పొందాలన్న యత్నం మాత్రం సరికాదు. గత కొన్ని దశాబ్దాలుగా మూసీ కాలుష్యానికి గురైందన్నది కళ్లకు కనిపిస్తున్న నిజం. ప్రభుత్వం ప్రకటిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి కేవలం కార్పోరేట్ ప్రయోజనాలకే అన్న అపోహ ఉంది. అయితే మూసీ వెంట ఉన్న ప్రజల నివాస హక్కులు, జీవనోపాధి, భద్రత గాలికి వదిలేసి ముందుకు సాగాలన్న నిరంకుశ విధానమే సరికాదు. దీనినే ప్రతి ఒక్కరు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల గూడును, ఇంటితో వారికున్న అనుబంధాన్ని నిరంకుశంగా తొలగిస్తామంటే కుదరదు. హైదరాబాద్ నగరంలో మొత్తం 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని శుభ్రపరిచి పునరుద్ధరించాలన్న సంకల్పాన్ని అక్కడ నివసిస్తున్న ప్రజలు కూడా స్వాగతించేలా కార్యాచరణ ఉండాలి. వారిని కూడా ఈ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి. ఇక్కడ నివసిస్తున్న వారిని తరలిస్తే..మూసీ కంపు నుంచి బయట పడ్డామన్న భావన ప్రజల్లో రావాలి. అంతకన్నా మంచి ప్రాంతంలో వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఆకర్షణీయమైన మూసీ ప్రాజెక్టులో ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా కాపాడే ప్రణాళిక ఉండాలి. పునరావాసం అన్నది మూసీ ప్రక్షాళనకు మించిన ప్రాజెక్టులా ఉండాలి. ఇక్కడినుంచి తరలించిన వారు నివసించే ప్రాంతం మరో ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా మారాలి. ఒక నివాసాన్ని కూల్చడం సులభం. కానీ ఒక సమాజాన్ని మళ్లీ నిర్మించడం కష్టసాధ్యం. పునరావాసం అంటే కేవలం కొత్త ఇల్లు కట్టివ్వడం కాదు. అదే పరిసరాల్లో ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించడం కూడా అంతే అవసరం. లేకపోతే ప్రజలు మానసికంగా కృంగి కృశించి పోతారు. గతంలో జరిగిన అనుభవాల దృష్ట్యా మూసీ పరివాహకంలో ప్రజలను తరలించే ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. వారికి ఉత్తేజాన్ని కలిగించేలా ఉండాలి. ఈ ప్రాజెక్టులో భాగమైనందుకు వారంతా ఆనందించేలా ఉండాలి. అంతేకానీ రోడ్డున పడేసే కార్యక్రమం కారాదు. అప్పుడు కెసిఆర్ పాలనకు, రేవంత్ పాలనకు తేడాలేదన్న భావన కలుగుతుంది. ఆ ఒక్కటి చాలు చితి పెట్టడానికి అని గుర్తించాలి.

# ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

## దిగుమతుల సుంకాలను తిరిగి చెల్లించాల్సిందే -అమెరికన్ ట్రేడ్ కోర్టు తీర్పు


వాషింగ్టన్,**మార్చి 05ప్రజావినికిడి,**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. దిగుమతులపై విధించిన సుంకాలను తిరిగి చెల్లించాల్సిందేనని ట్రేడ్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఇటీవల 1977 అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద ట్రంప్ విధించిన భారీ టారిఫ్‌లను సుప్రీం కోర్టు రద్దు చేసింది. ఇకపై ఈ టారిఫ్‌ల వసూళ్లు నిలిపివేయాలని కోర్టు అధికారులకు ఆదేశించింది. అయితే, ఇప్పటికే వసూలు చేసిన సుంకాలను తిరిగి ఇవ్వాలా లేదా అన్న అంశంపై స్పష్టత ఇవ్వలేదు. తాజాగా ట్రేడ్ కోర్టు తీర్పుతో ఆ విషయంపై స్పష్టత వచ్చింది. అట్మస్ ఫిల్ట్రేషన్ అనే సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై



విచారణ జరిపిన న్యాయమూర్తి రిచర్డ్ ఈటన్, ఈ సుంకాలు చెల్లించిన దిగుమతిదారులు రీఫండ్ పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. అలాగే టారిఫ్‌ల రీఫండ్‌కు సంబంధించిన కేసులను తానే పర్యవేక్షిస్తానని తెలిపారు. అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై విధించిన సుంకాలు సాధారణంగా 'లిక్విడేషన్' అనే పక్రియ ద్వారా ఖరారు అవుతాయి. ఈ పక్రియలో కస్టమ్స్ అధికారులు నిర్ణయించిన సుంకాలపై దిగుమతిదారులు అభ్యంతరం వ్యక్తం చేయడానికి 180 రోజుల గడువు ఉంటుంది. ఆ గడువు దాటితే నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించాల్సిందే. ఇప్పటికే లిక్విడేషన్ పక్రియ పూర్తయిన దిగుమతుల విషయంలో కూడా టారిఫ్‌లు లేకుండా కొత్తగా లెక్కలు చేయాలని సూచించింది. ఇదిలా ఉండగా, ప్రపంచ దేశాలపై సుమారు 15 శాతం వరకు కొత్త సుంకాలను విధించే ప్రతిపాదన ఈ వారం అమల్లోకి రావొచ్చని అమెరికా ఆర్థిక శాఖ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తెలిపారు.

# ఘనంగా భట్టి తనయుడి వివాహం

## సిఎం రేవంత్ తదితర ప్రముఖుల హాజరు







హైదరాబాద్**మార్చి 05ప్రజావినికిడి,**
ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహం వైభవంగా జరిగింది. శంషాబాద్ లో జరిగిన వివాహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారిని అభినందించారు. గవర్నర్ విజ్ణుదేవ్ వర్మ, నటుడు చిరంజీవి తదితర ప్రముఖులు కూడా వివాహ వేడుకకు హాజరయ్యారు. పలువురు మంత్రులు, మాజీమంత్రులు కూడా హాజరయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కూడా సూర్య విక్రమాదిత్య వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. తెలంగాణ, ఆంధప్రదేశ్ రాష్ట్రాల నుంచి పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. బంధుమిత్రుల సమక్షంలో భారీ జనసందోహం మధ్య వీరి వివాహం ఘనంగా జరిగింది.

# అమెరికా కోసం భారత నావికాదళం

## అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ వార్తలను తిప్పికొట్టిన భారత ప్రభుత్వం



న్యూఢిల్లీ,**మార్చి 05ప్రజావినికిడి,** మధ్యప్రాచ్యంలో కొన్ని రోజులుగా భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా నావికాదళం భారత నౌకలను ఉపయోగిస్తోందంటూ విస్తృతంగా జరుగుతున్న ప్రచారాలను కేంద్రం ఖండించింది. ఆ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం, నిరాధారమని కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అమెరికా మాజీ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ ఇటీవల ఓ ఛానల్ ఇంటర్వ్యూ సందర్భంగా మాట్లాడుతూ.. 'గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలపై ఒత్తిడి పెరగడంతో మా నావల్ బేస్‌లు ధ్వంసమయ్యాయి. మా నౌకాశ్రయ సదుపాయాలూ ధ్వంసమయ్యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో మేము భారత్, ఆ దేశానికి చెందిన నౌకాశ్రయాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇది సరైన మార్గం కాదు. అయినప్పటికీ పరిస్థితుల ప్రభావం కారణంగా అలా చేయక తప్పడం లేదు' అని మాక్‌గ్రెగర్ అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో ఈ వివాదం చెలరేగింది. దీనిపై స్పందించిన కేంద్ర విదేశాంగ శాఖ ఫ్యాక్ట్‌చెక్ విభాగం.. ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఖండించింది. 'భారత పోర్టులు అమెరికా దాడులకు ఉపయోగిస్తున్నాయన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు' అని 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. నిర్ధారణ లేని సమాచారం సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దని హెచ్చరించింది.

# మరోమారు సోనూసూద్ ఉదారత

## గల్ఫ్‌లో చిక్కుకున్న వారికి వసతి ఆఫర్

ముంబై,**మార్చి 05ప్రజావినికిడి,**
కరోనా కష్టకాలంలో నటుడు సోనూసూద్ దేశవ్యాప్తంగా ప్రజలను ఎంతగా ఆదుకున్నారో తెలిసిందే! వలస కార్మికులకు అండగా నిలిచారు. ఎంతో మందికి ఉపాధి చూపించారు. విదేశాల్లో చిక్కుకున్న వారిని ప్రత్యేక విమానాల ద్వారా తమ ఇళ్లకు చేర్చారు. ఇలా ఆపదలో ఉన్న వారికి 'నేనున్నా' అంటూ అండగా నిలుస్తూ.. తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పుడు యుద్ధ పరిస్థితుల కారణంగా విమాన సర్వీసులు రద్దు కావడంతో దుబాయ్‌లో చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఆయన సాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఉచితంగా వసతి కల్పిస్తామని ప్రకటన చేశారు. ఏ దేశస్థులైనా సరే, ఎలాంటి



షరతులు లేకుండా ఈ సదుపాయం ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. 'కష్ట సమయంలో మనసున్న మనిషిగా ముందుకు రావడం ఎంతో అవసరం. సహాయం అవసరమైనవారు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా డిటైల్స్‌తో మెసేజ్ చేయండి. మా టీమ్ తక్షణమే స్పందిస్తారు' అని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. తనను సంప్రదిస్తే వారికి అక్కడే ఉచిత వసతిని సమకూరుస్తానని ప్రకటించారు.

# ఇది నిధి వేట కాదు.. అంతకుమించి!

ఒళ్లు గగుర్పొడిచేలా నాగచైతన్య 'వృషకర్మ'..

యువసామ్రాట్ నాగచైతన్య కథానాయకుడిగా, 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'వృషకర్మ'. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్న ఈ వీడియో, సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ఇది కేవలం నిధి వేట చుట్టూ తిరిగే అడ్వెంచర్ సినిమా మాత్రమే కాదని, దుష్టశక్తులతో కూడిన ఒక మైథలాజికల్ థ్రిల్లర్ అని ఈ గ్లింప్స్ స్పష్టం చేసింది. విడుదలైన వీడియోలో ఒక దుష్టశక్తి ఆవహించిన వ్యక్తి ఒక మనిషి కన్ను పొడిచినట్టు చిత్రపటం గీస్తాడు. అది పూర్తవగానే అతని నోటి నుంచి గబ్బిలం లాంటి భయంకర జీవి బయటకు వచ్చి, ఆ చిత్రపటంలో ఉన్నట్టే ఒక వ్యక్తిని చంపేస్తుంది. "ఒక సాటిలేని శక్తి మేల్కొన్నప్పుడు... సృష్టి దాని గమ్యం తప్పినప్పుడు... విధి తన దారిని తానే ఎంచుకుంటుంది" అనే వాయిస్ ఓవర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ వీడియోలో నాగచైతన్య, మీనాక్షి చౌదరి, జయరాం పాత్రలను కూడా పరిచయం చేశారు.

ఈ సినిమాపై నాగచైతన్య గతంలో చెప్పిన మాటలను ఈ గ్లింప్స్ నిజం చేస్తోంది. "ఇది భారీ వీఎఫ్ఎక్స్‌తో కూడిన మైథలాజికల్ థ్రిల్లర్. నా 15 ఏళ్ల కెరీర్‌లో ఇంత భారీ స్పాన్‌లో సినిమా చేయలేదు" అని చైతన్య గతంలో పేర్కొన్నారు. ఇప్పుడు విడుదలైన వీడియో చూస్తే ఆయన చెప్పింది నిజమేననిపిస్తుంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర (ఎస్వీసీసీ), సుకుమార్ రైటింగ్స్ పతాకాలపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నీల్ డి కున్హా సినిమాటోగ్రఫీ, అజనీశ్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తుండగా, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.






## వారం ముందే ఉస్తాద్ భగత్ సింగ్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ సినిమా కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న అభిమానులకు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఒకేసారి రెండు అదిరిపోయే అప్‌డేట్స్ ఇచ్చింది. ముందుగా ప్రకటించిన తేదీ కంటే వారం ముందే ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు ప్రకటించి, ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. ముందుగా ఈ నెల 26న విడుదల చేయాలని భావించిన ఈ చిత్రాన్ని, ఇప్పుడు వారం ముందుకు జరిపి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. "మా ఉస్తాద్ బాక్సాఫీస్ వద్ద భారీ సంబరాలు మొదలుపెట్టడానికి వారం ముందే వస్తున్నారు" అంటూ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది.విడుదల తేదీ మార్పునకు ఒకరోజు ముందే ఈ చిత్ర బృందం మరో కీలక ప్రకటన చేసింది. ఈ సినిమాకు సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్ (డీఎస్పీ) పనిచేస్తుండగా, ఇప్పుడు నేపథ్య సంగీతం (దీ+వీ) బాధ్యతలను స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్‌కు అప్పగించినట్లు తెలిపింది. దీంతో ఈ సినిమాకు ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు పనిచేయనుండటం విశేషం.ఈ మార్పుపై మైత్రీ మూవీ మేకర్స్ ఒక అధికారిక ప్రకటన విడుదల చేస్తూ స్పష్టతనిచ్చింది. 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి వచ్చిన పాటలకు అద్భుతమైన స్పందన వచ్చిందని, డీఎస్పీ అద్భుతమైన పాటలు ఇచ్చారని ప్రశంసించింది. అయితే, నేపథ్య సంగీతం కోసం డీఎస్పీకి ఫైనల్ రీల్స్ పంపడంలో తమ వైపు నుంచి ఆలస్యం జరిగిందని నిర్మాణ సంస్థ అంగీకరించింది. దీనివల్ల ఆయన ఇతర కమిట్‌మెంట్ల కారణంగా సమయం కేటాయించలేకపోతున్నారని తెలిపింది. ఈ క్రమంలోనే డీఎస్పీతో చర్చించి, ఇద్దరి పరస్పర అంగీకారంతో నేపథ్య సంగీతం బాధ్యతలను తమన్‌కు అప్పగించినట్లు స్పష్టం చేసింది.ఇకపై ఈ చిత్రానికి పాటలను డీఎస్పీ అందిస్తుండగా, నేపథ్య సంగీతాన్ని తమన్ సమకూర్చనున్నారు. సినిమా నిర్మాణంలో ఎలాంటి జాప్యం జరగకుండా ఉత్తమ ఫలితం అందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ పేర్కొంది. ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు ఒకే సినిమాకు పనిచేయడం అభిమానులకు పండగ లాంటి వార్త అని, థియేటర్లలో ఇది ఒక మర్చిపోలేని అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేసింది.



## అంచనాలు పెంచుతున్న 'మృత్యుంజయ్'

'మృత్యుంజయ్' .. అంటే మృత్యువును జయించినవాడు అని అర్థం. టైటిల్ పరంగా చూసుకుంటే ఇది చాలా కుతూహలాన్ని రేకెత్తించేదే అని చెప్పాలి. అలాంటి టైటిల్ తో ఇప్పుడు ప్రేక్షకులను పలకరించడానికి శ్రీవిష్ణు రెడీ అవుతున్నాడు. హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, రేపు థియేటర్లకు రానుంది. సందీప్ గుణ్ణం - వినయ్ చిలకపాటి నిర్మించిన ఈ సినిమాలో, శ్రీవిష్ణుకి జోడీగా రెబా మోనికా జాన్ కనిపించనుంది.


శ్రీ విష్ణు - రెబా మోనికా జాన్ కలిసి చేసిన రెండో సినిమా ఇది. గతంలో వీరి కాంబినేషన్ లో వచ్చిన 'సామజవరగమన' సూపర్ హిట్ గా నిలిచింది. ఆ తరువాత రెబా మోనికా జాన్ ఒకటి రెండు తెలుగు సినిమాలలో అతిథి పాత్రలలో మెరిసింది అంతే. తమిళ .. మలయాళ సినిమాలతో మాత్రం బిజీగానే ఉంది. ఇక ఈ మధ్యనే కన్నడ సినిమాలను లైన్లో పెడుతోంది. ఈ నేపథ్యంలో ఆమె శ్రీవిష్ణుతో కలిసి ఈ సినిమా చేసింది. సస్పెన్స్ తో కూడిన క్రైమ్ థ్రిల్లర్ ఇది. ఒక పాప చుట్టూ కథ తిరుగుతుందని అంటున్నారు. ఆసక్తికరమైన కథాకథనాలతో .. అనూహ్యమైన మలుపులతో ఈ సినిమా కొనసాగుతుందని అంటున్నారు. కాలభైరవ అందించిన నేపథ్య సంగీతం హైలైట్ గా నిలిచిందని చెబుతున్నారు. ఈ సినిమాతో శ్రీవిష్ణు - రెబా జోడీకి మరో హిట్ పడటం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## 'క్రేజీ కల్యాణం'లో బాల్ రాజ్‌గా.




నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా క్రేజీ కల్యాణం. ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. హోలీ పండుగ సందర్భంగా 'క్రేజీ కల్యాణం' మూవీ నుంచి టాలెంటెడ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ నటించిన బాల్ రాజ్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తరుణ్ భాస్కర్ సూపర్ మ్యాన్ లా మంచి జోష్ లో కనిపిస్తున్నారు. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్‌తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో 'క్రేజీ కల్యాణం' సినిమా చిత్రీకరణ జరిపారు. సురేష్ బొబ్బిలి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

## తమిళ అమ్మాయి కొరియా టూర్.. మేడ్ ఇన్ కొరియా ట్రైలర్ విడుదల




మీకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులే మీ మనసుని ఎక్కువగా పరీక్షిస్తారంటూ తన కలల ప్రపంచంలోని పరిస్థితుల గురించి పంచుకుంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. చిన్న గ్రామంలో కలలు కంటూ.. ట్రైన్ ఎక్కైనా కొరియా వెళ్తానంటూ మొదలైన తన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'మేడ్ ఇన్ కొరియా' చూడాల్సిందే. క్రాస్ కల్చర్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని రా.కార్తిక్ తెరకెక్కించారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్స్‌లో భాగంగా రూపొందిన ఈ సినిమా ఈ నెల 12 నుంచి ప్రసారం కానుంది. ఈ సందర్భంగా అధికారిక ట్రైలర్‌ను ఆవిష్కరించింది నెట్‌ఫ్లిక్స్. 'కొన్నిసార్లు మీరు ఊహించని వ్యక్తుల నుంచి ప్రేమని పొందుతారు.. కొరియా పట్ల నాకున్న ప్రేమ నన్ను నేను తెలుసుకునేలా చేసింది' లాంటి ఆసక్తికరమైన డైలాగులు.. కొరియాలో ఎదురైన చేదు అనుభవాల ప్రియాంక సన్నివేశాలతో ఆకట్టుకునేలా ఉందీ ట్రైలర్. ఈ సినిమాలో దక్షిణ కొరియా నటుడు పార్క్ హై జిన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఓ తమిళ అమ్మాయి కొరియా వెళ్లిన నేపథ్యంతో రూపొందిందీ చిత్రం.



## పెళ్లి ప్రయత్నాల్లో పూజా తల్లితండ్రులు!

బుట్టబొమ్మ పూజాహెగ్డే వృత్తిగత జీవితం గురించి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ నుంచి సౌత్ కి మళ్లీ కంబ్యాక్ అయిన తర్వాత ఒక్కొక్కటిగా అవకాశాలు అందుకుంటుంది. టాలీవుడ్ పక్కన బెట్టినా కోలీవుడ్ మాత్రం అక్కున చేర్చుకుని ఆదరిస్తుంది. ఈ క్రమంలోనే పూజాహెగ్డే పేరు మీడియాలో వైరల్ అవుతుంది. లేదంటే? అమ్మడు పేరు కనుమరుగైపోయేది. కోలీవుడ్ అవకాశాలతో మెల్లగా మళ్లీ టాలీవుడ్ లోనూ బిజీ అవ్వాలని చేయని ప్రయత్నం లేదు. పాత పరిచయాలతో మళ్లీ అవకాశాలు అందుకునే చర్యలు చేపట్టింది. ఇదంతా ప్రోపెషనల్ లైఫ్.మరి అమ్మడి వ్యక్తిగత జీవితం ఎలా ఉంది? అంటే ఓ ఇంట్రెస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. పూజాహెగ్డే కి తల్లిదండ్రులు పెళ్లి కొడుకుని వెతికే పనిలో పడ్డట్లు తెలుస్తోంది. అమ్మడి వయసు ఇప్పటికే 35 ఏళ్లు నిండటంతో పెళ్లి చేసుకోమని ఇంట్లో తల్లిదండ్రులు ఒత్తిడి చేస్తున్నారుట. కొన్ని నెలలలుగా ఈ ఒత్తిడి మొదలైన నేపథ్యంలో తాజాగా పెళ్లి విషయంలో సంబంధాలు చూడండని చెప్పిందిట. డాడ్ మంజునాథ్ హెగ్డే..మామ్ లతా హెగ్డే ఓ పెద్ద వ్యాపారవేత్త కుటుంబం నుండి సంబంధాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ముంబైకి చెందిన బిజినెస్‌మెన్‌తో ఆమె పెళ్లి ఉండవచ్చని వార్తలొస్తున్నాయి. చాశ్రీంశీ =ఘుం - నటనకే పరిమితం కాదు.. నిర్మాణ రంగంలో హీరోయిన్ల కొత్త ట్రెండ్ మరి ఈ ప్రచారంలో నిజానిజాలు తేలాల్సి ఉంది. పూజాహెగ్డే మనసులో ఎవరైనా ఉన్నారా? లవ్..రిలేషన్ షిప్ అంటూ కొందరి పేర్లు గతంలోనే తెరపైకి వచ్చాయి. దివంగత నటుడు నవినోద్ మెహ్రా కుమారుడు, నటుడు రోహన్ మెహ్రా సన్నిహితంగా ఉంటుందనే ప్రచారం జరిగింది. వీరిద్దరూ పలుమార్లు ముంబైలో కెమెరా కంటికి చిక్కారు. 2024 ఏప్రిల్‌లో పూజా తల్లిదండ్రులతో కలిసి రోహన్ లంచ్‌కు వెళ్లడం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. అటుపై -కిసీకా భాయ్ కిసీకా జాన్- షూటింగ్ సమయంలో సల్మాన్ ఖాన్ తోనూ ప్రేమలో ఉందనే ప్రచారం జరిగింది. పూజాహెగ్డే సోదరుడు రిషబ్ హెగ్డే పెళ్లికి సల్మాన్ అటెండ్ అవ్వడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. అలాగే కర్ణాటకకు చెందిన ఓ క్రికెటర్‌ను పెళ్లాడుతుందనే కథనాలు వైరల్ అయ్యాయి. చివరిగా బాలీవుడ్ యువ నటుడు ఇషాన్ క ట్టర్ తోనూ అమ్మడు సన్నిహితంగా దిగిన ఫోటోలు ఎన్నో సందేహాలకు తావిచ్చాయి. ఇద్దరు కలిసి ట్రిప్పులకు వెళ్లడం, సరదాగా గడపడం వంటివి చూసి సంథింగ్ సంథింగ్ నడుస్తుందనే ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాలపై పూజాహెగ్డే ఏనాడు స్పందించకపోవడంతో? ఇవన్నీ కల్పిత కథనాలగా బాలీవుడ్ మీడియా తుదిగా పేర్కొంది. ప్రస్తుతం పూజాహెగ్డే తమిళ, హిందీలో కలిపి నాలుగు సినిమాల్లో నటిస్తోంది. వీటిలో దుల్కార్ సల్మాన్ హీరోగా ఓ తెలుగు సినిమా

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613